మాట్లాడుతున్న నోడల్ అధికారి వంగాల రాజేందర్

'నూతన బోధన పద్ధతులు అవలంబించాలి'

జనగామ చౌరస్తా, డిసెంబర్ 5 : జనగామ పట్టణ కేంద్రంలోని ధర్మకంచ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 60మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ అధికారి వంగాల రాజేందర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనను సులభతరం చేయడానికి ఉపాధ్యాయులు నూతన బోధన పద్ధతులను అవలంబిస్తూ పాఠ్యాంశాలు బోధించాలని తెలిపారు. తరగతుల వారీగా విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, సంతోశ్‌కుమార్, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 2 లక్షలకే 121 చ॥గజాల ప్లాట్, యాదాద్రి దగ్గర @ ఆలేరు. ఫెన్సింగ్, గేట్, సెక్యూరిటీ. Cont: 8008091512.
NT-313035

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356

లోన్స్

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-00

CHANGE OF NAME

★I, AHMED MOHAMMED, S/o. FAKEER SAHAB, R/o. H.No. 5-2-66/1, Bokkalagadda, Hanamkonda, Warangal Urban, T.S., - 506001, India have Changed my name to AHMED MIYAN and solemnly declare.
NTW-00

CHANGE OF NAME

★I, GOUSIYA BEGUM, W/o. AHMED MIYAN, R/o. H.No. 5-2-66/1, Bokkalagadda, Hanamkonda, Warangal Urban, T.S., - 506001, India have Changed my name to GHOUSIA BEGUM and solemnly declare.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రాజవరం.. కన్నీటిసంద్రం

- జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి మృతికి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీల నేతల నివాళి
- పాగాల కుటుంబ సభ్యులకు పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్/చిల్పూరు, డిసెంబర్ 5 : తెలంగాణ ఉద్యమకారుడు, జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు విషాదంలో మునిగిపోయారు. సంపత్‌రెడ్డి స్వగ్రామమైన చిల్పూరు మండలం రాజవరంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. రాజవరంలోని వారి వ్యవసాయం క్షేత్రంలో వేలాది మంది ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. సంపత్‌రెడ్డి మృతదేహాన్ని చూసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుంచి రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివచ్చారు. అంతిమయాత్రలో స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని పాడె మోశారు. సంపత్‌రెడ్డికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వీరిలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, జనగామ మున్సిపల్ చైర్మన్ జమున, హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, వైద్య విధానపరిషత్ జిల్లా అధికారి డాక్టర్ సుగుణాకరాజు, డాక్టర్ రాజమౌళి, మాదాసు వెంకటేశ్, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, డీసీసీబీ చైర్మన్ మార్తినేని రవీందర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీదర్‌రావు, జడ్పీటీసీలు మారపాక రవి, ఇల్లందులు బేబీ శ్రీనివాస్, గుడి వంశీధర్ రెడ్డి, పిట్టల శ్రీలతా సత్యనారాయణ, చాడ సరిత, బొల్లం అజయ్, ఎంపీపీలు కందుల రేఖా గట్టయ్య, రడపాక సుదర్శన్, చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, నిమ్మ కవితారెడ్డి, సమ్మిరెడ్డి, సరితా బాలరాజు, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, రాజేశ్ నాయక్, రాపోలు మధుసూదన్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, సాగు నీటి కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు మాచర్ల గణేశ్, జయపాల్‌రెడ్డి, భూక్యా రమేశ్ నాయక్, మునిగల రాజు, నర్సింగరావు, వారాల రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాణి, తాటికొండ సురేశ్‌కుమార్, మామిడాల లింగారెడ్డి, పెసరు రమేశ్, సొసైటీ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, డైరెక్టర్ తోట సత్యం, మాజీ ఎంపీపీలు వంగాల జగన్మోహన్ రెడ్డి, సంపత్ రెడ్డి, ఇనుగాల నర్సింహారెడ్డి, గట్టు సుదర్శనం, చింత కుంట్ల జగన్‌రెడ్డి, బంగ్లా శ్రీను, నగరబోయిన యాదగిరి, సాంబయ్య, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె పృథ్వీ, చింత సదానందం, కందుకూరి ప్రభాకర్, సేవెల్లి సంపత్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి రంగు రమేశ్, కడియం యువసేన సభ్యులు ఎల్కకంటి నాగరాజు, జీడి ప్రసాద్, యాట అశోక్, ఇల్లందుల విజయ్, సంపత్ రాజ్, వెంకటేశ్ నాయక్, హఫిజ్, తెల్లాకుల రామకృష్ణ, బూర్ల రాజు, ఆకారపు అశోక్, మారపల్లి ప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రంగు హరీశ్, సరిత తదితరులు ఉన్నారు.

జనగామలో ముసురు

జిల్లా వ్యాప్తంగా 3.3 మి.మీ వర్షపాతం నమోదు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 5 : 'మిగ్‌జాం' తుఫాన్ ప్రభావంతో మంగళవారం తెల్లవారుజామున 3గంటల నుంచి రాత్రి వరకు జనగామ జిల్లాలో ఎడతెరిపి లేకుండా ముసురు కురిసింది. దీంతో జన జీవనం కాస్త స్తంభించిపోయింది. చలి గాలులకు ఇళ్లల్లో ఉన్న వృద్ధులు, పిల్లలు, మహిళలు గజగజ వణికిపోయారు. జిల్లావ్యాప్తంగా 3.3మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా నర్మెటలో 6.5మి.మీ, అత్యల్పంగా మల్కాపూర్ (చిల్పూరు) 0.5 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లాలోని తరిగొప్పులలో 5.8 మి.మీ, దేవరుప్పుల 5.8మి.మీ, కోలుకొండ (దేవరుప్పుల) 4.8మి.మీ, తాటికొండ (స్టేషన్‌ఘన్‌పూర్) 4.5మి.మీ, జఫర్‌గడ్ 4.5మి.మీ, పాలకుర్తి 4.0మి.మీ, కొడకండ్ల 4.0 మి.మీ, లింగాలఘనపురం 3.8మి.మీ, పడమటి కేశవాపూర్ (బచ్చన్నపేట) 3.3మి.మీ, కూనూరు (జఫర్‌గడ్) 3.3మి.మీ, గూడూరు (పాలకుర్తి) 3.3 మి.మీ, బచ్చన్నపేట 3.0మి.మీ, స్టేషన్‌ఘన్‌పూర్ 2.8మి.మీ, వడ్లకొండ (జనగామ) 2.5మి.మీ, రఘునాథపల్లి 2.3 మి.మీ, జనగామ 1.5మి.మీ వర్షపాతం నమోదైంది.

దేవరుప్పలలో కురుస్తున్న వర్షం

చల్లబడ్డ వాతావరణం ఇంటికే పరిమితమైన జనం

బచ్చన్నపేట, డిసెంబర్ 5 : మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఉదయం నుంచే చిరుజల్లులు కురువడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఎడతెరి పి లేని చిరుజల్లులతో ప్రజలు ఇంటికే పరిమితమయ్యా రు. పనులకు వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నారు. ఎండలతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో షటర్లు వేసుకు బయటికి వెళ్తున్నారు.

జనగామ జిల్లాకు ఎల్లో అలెర్ట్ ప్రకటించడంతో ప్రజలు బయటికి వె ళ్లాలంటే భయపడుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడ్తాయని, గంటకు 40నుంచి 50కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణశాఖ ప్రకటించడంతో కూలీలు సైతం ఇంటి వద్దే ఉన్నారు.

ఇంటి, నల్లా పన్నులు చెల్లించాలి

ఎంపీడీవో రఘురామకృష్ణ

బచ్చన్నపేట, డిసెంబర్ 5 : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు 2023-24కి సంబంధించి ఇంటి, నల్లా పన్నులు త్వరగా చెల్లించాలని బచ్చన్నపేట ఎంపీడీవో రఘురామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు. వసూళ్లకు వచ్చే పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించి పన్నులు కట్టాలన్నారు. పన్నులు చెల్లించినప్పుడే గ్రామంలో మరిన్ని మౌలిక వసతులు మెరుగుపడుతాయన్నారు. అదేవిధం గా సిబ్బందికి వేతనాలు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు.

కారు డ్రైవర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, డిసెంబర్ 5 : మండల కేంద్రమైన రఘునాథపల్లిలో కారు డ్రైవర్స్ అసోసియేషన్ మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వై కుమార్‌గౌడ్, అధ్యక్షుడిగా పెంతల సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కుడికాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రేసు కుమార్, కార్యదర్శిగా ఎస్‌కే ఇంతియాజ్, కోశాధికారిగా నాసగోని సుమన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడు కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వాహనం నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి ప్రమాదాలకు గురికాకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. డ్రైవర్ తప్పకుండా లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్‌సీ కలి గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల డ్రైవర్స్ పాల్గొన్నారు.